

## మృతురాలి కుటుంబానికి

# ఆర్థిక సాయం అందజేసిన రవీంద్ర

వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డ్ నెంబర్ మాధగోని యాదగిరి గౌడ్ మాతృమూర్తి మాధగోని అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది మృతురాలి కుటుంబ సభ్యులను మంగళవారం మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐటిపాముల రవీంద్ర పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని పాండుగౌడ్ ఆదిమూలం సోమేశ్ బత్తిని నాగేష్ గౌడ్, బత్తిని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 06, నవంబర్ 2024 పేజీలు - 8

### సిఎంఆర్ ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వాన్ని తీసుకున్న

# నూతన పాలసీకి సహకారం అవసరం

### రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్), ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీకి మిల్లర్ల సహకారం అవసరమని రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ కార్యదర్శి,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్.చౌహాన్ కోరారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మిల్లింగ్ ఇండస్ట్రీ బలపడాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానం వల్ల ఇటు రైతులు, అటు ప్రజలు, మిల్లర్లు అందరూ సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ వానాకాలం సేకరించే ధాన్యం విషయంలో అనేక మార్పులు తీసుకొచ్చిందని, సన్నధాన్యానికి రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, మిల్లింగ్ చార్జీలను నాలుగింతలు పెంచడం జరిగిందని, కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీతో సీఎంఆర్ కేటాయించడం జరుగుతున్నదని, పెండింగ్‌లో ఉన్న మిల్లర్ల మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను సాధ్యమైనంత త్వరగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, రెండు కోట్ల 80 లక్షల మంది రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని, ఇందు కోసం మిల్లర్లు, అధికారులందరూ అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. గత 5 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 900 కోట్ల రూపాయల ట్రాన్స్ఫోర్ట్ చార్జెస్ ను కేంద్రం నుంచి తీసుకురావడం జరిగిందని, ఇకపై మిల్లర్లకు వచ్చే ప్రతి బెనిఫిట్ ను సకాలంలో అందిస్తామని ఆయన తెలిపారు. ఖరీఫ్, రబీ సిఎంఆర్‌లో నల్గొండ జిల్లా ముందు ఉందని, ఖరీఫ్ 99 శాతం, రబీ 75% సీఎంఆర్ పూర్తి చేయటం పట్ల ఆయన అభినందించారు. తక్కినది కూడా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఇకపై మిల్లర్లు సీఎంఆర్ చెల్లింపులో డిఫాల్ట్ అన్న పదమే రాకుండా చూసుకోవాలని కోరారు. బ్యాంకు గారెంటీ అన్నది కేవలం సీఎంఆర్ వరకు మాత్రమేనని, ఎలాంటి బాకీకి సంబంధం లేదని, మిల్లరు ఎప్పుడు సీఎంఆర్ చెల్లిస్తే అప్పుడు బ్యాంకు గ్యారంటీ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు గ్యారంటీతో పోలిస్తే మిల్లర్లకు వచ్చే లాభం మూడు శాతం ఎక్కువ ఉందని ఆయన చెప్పారు. మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.



# పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

**- అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత చెక్కు అందజేత**

**- పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తామని భరోసా**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్మూడ్ రిజర్వ్ విభాగం లో పనిచేస్తూ అనారోగ్య కారణంగా మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రతన్ లాల్ కుటుంబ సభ్యులు అయిన కుమారుడికి రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా యస్.పి పరామర్శించి, మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఆర్మూడ్ రిజర్వ్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి, పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మూడ్ రిజర్వడ్ విభాగంలో పనిచేస్తున్న ఎనిమిది మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ గారు తన కార్యాలయంలో పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సంతోష్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సోమయ్య సిబ్బంది పాల్గొన్నారు.





### దామరచర్ల నర్సాపురం ఎక్స్ రోడ్‌లో గల

## అండర్ గ్రౌండ్ పాసింగ్ నిర్మించాలి

8లో

# ఈనెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర

## సంగెం వద్ద పాదయాత్ర స్థలాన్ని పరిశీలించిన ఎంపీ ఎమ్మెల్యేలు కలెక్టర్

వలిగొండ, మేజర్‌న్యూస్ : ఈనెల 8న జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పాదయాత్ర సభ స్థలాన్ని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి రామన్నపేట మిర్యాలగూడ శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి వేముల వీరేశం భత్తుల లక్ష్మారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు డిసిపి రాజేష్ చంద్ర మండల పరిధిలోని సంగెం గ్రామంలోని మూసి బ్రిడ్జి వద్ద మంగళవారం స్థలాన్ని పరిశీలించి అనంతరం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పాదయాత్ర ప్రశాంతంగా జరిగే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు ఈ మూసి పాదయాత్ర కు రైతులు నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



నాగారం, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల నాగయ్య రోజ మేపుతుండగా తన వ్యవ సాయ పొలం వద్ద పశువుల మేపుతుండగా కాడి ఎద్దుకు ట్రాన్స్ఫార్మ్ పక్కన విద్యుత్ తీగలు తగిలి ఎద్దు అక్కడిక క్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ 90000 ఉంటుంది. వ్యవసాయ అరక ఎద్దు చెందడంతో రైతు కన్నీరు మునుఇరుగా విలపించారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి రైతును ఆదుకోవాలని రైతు వాపోయారు.

# తప్పతాగి స్కూల్‌కి వచ్చిన టీచర్



మోతే, మేజర్‌న్యూస్ : విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు మద్యానికి బానిసై విద్యావ్యవస్థకే చెడ్డ పేరు తెస్తున్న ఘటన మండలంలోని రాంపురం తండా గ్రామంలో చోటుచేసుకుంది. ఉపేందర్ అనే వ్యక్తి రాంపురం తండాలో గత మూడు ఏళ్లుగా ఎస్జిటీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు అయితే ఈ ఉపాధ్యాయుడికి మద్యం లేనిదే పూట గడవదు ప్రతిరోజు పాఠశాలకు మద్యం సేవించి వస్తాడు. పాఠాలు చెప్పడం మానేసి మద్యం మత్తులో తూలుతూ ఉంటాడు. పాఠశాల ఆవరణలోనే పొగ తాగుతూ ఉంటాడు ఇవి చూసిన విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలని విద్యార్థులు మరియు గ్రామస్తులు పలుమార్లు ఉన్నతాధికారులకి విజ్ఞప్తి చేసిన ఎలాంటి ఫలితం లేకుంటే పోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని గ్రామస్తులు విద్యార్థులు కోరుతున్నారు.

# బైకును, పాదాచారులను ఢీకొట్టిన కారు

## ఒకరి మృతి నలుగురికి తీవ్ర గాయాలు



మునగాల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాధవరం గ్రామ శివా రులో 65వ నెంబర్ జాతీయ రహదారి పై టీవీఎస్ బైక్‌ను, నడిచి వెళ్తున్న పాదాచారులను కారు ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా నలుగురు తీవ్ర గాయాలైన సంఘటన మంగళ వారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాధవరం గ్రామానికి చెందిన నల్లగొండ పిచ్చమ్మ (48) ఆమె కుమారుడు నవీన్ ఇరువురు తమ టీవీఎస్ బైక్ పై పొలం వద్దకు వెళుతుండగా హైదరాబాదు నుండి విజయ నగరం వెళ్తున్న టీఎస్ 08 జేపీ 6235 నెంబర్ గల కారు డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా వచ్చి బైకును, రోడ్డు వెంబడి నడుచుకుంటూ వెళ్తున్న పాదాచారులైన ఎల్లావుల వెంకన్న, ఎల్లావుల మధు, మన్యం లింగయ్య ను ఢీకొట్టడంతో క్రింద పడిపోయిన వారికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో పిచ్చమ్మ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త నల్లగొండ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.






# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## దండేంపల్లి సత్తయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ పే, డైలీ వేజ్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కొనసాగింది. దీక్ష శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించిన కామ్రేడ్ భూపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపల్ కార్పొరేషన్‌లలో సుమారు 65 వేల మంది శానిటేషన్ వాటర్ సప్లై ట్రాక్టర్ డ్రైవర్ ఎలక్ట్రిసిటీ డంపింగ్ యార్డ్స్ పార్కుల నిర్వహణ తదితర విభాగాలలో పనిచేస్తున్నారని అన్నారు. పర్మినెంట్ కనీస వేతనం రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు, కార్మికులకు రక్షణ సదుపాయాలు కల్పించడం లేదని అన్నారు. అనేకమంది కార్మికులు పని చేస్తున్న సమయాల్లో ప్రమాదాలు జరిగి మరణిస్తున్నారని, రాత్రిపూట చేసే సమయాల్లో అతివేగంగా వచ్చే వాహనాల కింద పడి ప్రమాదాల్లో మరణిస్తున్నారని అటువంటి వారికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదని అన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసేలోపు కనీస వేతనం 26,000 అమలు చేయాలని అన్ని మున్సిపాలిటీలలో ఎనిమిది గంటల పని విధానం వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు మరియు వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా డ్రైవర్లుగా శానిటరీ ఇన్స్పెక్టర్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాత్రివేళ డ్యూటీ చేసే కార్మికులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలని రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు ప్రతి మున్సిపల్ కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్మికుల వేతనాల నుండి కటింగ్ చేసిన పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయని మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారాలు జాతీయ సెలవులు రాష్ట్ర పండుగల సందర్భంగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లినల్గొండ పట్టణంలో స్థానికంగా పెండింగ్ ఏరియార్స్ బకాయిలు బట్టలు చెప్పులు సభ్యులు నూనెలు ఇవ్వాలని, ఆదివారాలు జాతీయ సెలవులు కచ్చితంగా అమలు జరపాలని ఆందోళన పోరాటం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. స్థానిక మునిసిపల్ కమిషనర్, పాలకవర్గం స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని లేని యడల 12 నుండి జరిగే సమ్మెకు పూర్తి బాధ్యత వహించా ల్సిందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యం.డి.సలీమ్, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ నాయకులు అద్దంకి నర్సింహ, కోట్ల అశోక్ రెడ్డి, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాలడుగు వెంకటేశం, కత్తుల పద్మ, నక్క సత్తయ్య, సంద భాగ్యమ్మ, దీనమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఎర్ర ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం కింద 5000 రూపాయలు ఏర్పాటు చేశారు మంగళవారం ఏజేఆర్ సేవ ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత ఏజీఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మూడు గ్రంథాలయాలకు ఒకరే పాలకుడు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : కొన్ని ఏళ్లుగా మూడు ప్రాంతాల గ్రంథాయాలకు కలసి ఒక్కరే లైబ్రరియన్ విధులు నిర్వహిస్తున్నారు.శాలిగౌరారం లైబ్రరియన్ కేతేపల్లి, చీకటిగూడెంకు ఇన్ ఛార్జ్‌గా ఉన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాల యానికి వసతులున్నా. వచ్చే వారే కరువయ్యారు. అన్నిరకాల పుస్తకాలు, వార్తా పత్రికలు ఉన్నా...రోజు 10 మంది కంటే ఎక్కువ రావడం లేదు. నూతన పుస్తకాలు లేవు దీంతో పాత పుస్తకాలతోనే పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు అభ్యర్థులు. దీంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ సమీపంలో కొన్ని సంవత్సరాల క్రితం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయగా నిరుద్యోగులకు ,విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించినా ఫలితం లేదు.

# గర్భిణీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి




శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గర్భిణీలు పౌష్టికహారం తీసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మండల ఆయుర్వేదిక్ డాక్టర్ వాసంతి అన్నారు.శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 14వ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పుష్టికరమైన ఆహారం తీసుకొని డాక్టర్ల సలహాలు పాటించాలన్నారు .ఈ కార్యక్రమం లో పౌష్టికాహర దాతలు మక్క దానయ్య, బుచ్చిరాములు, సత్తయ్య పిహెచ్ ఎన్ రాములమ్మ,సూపర్ వైజర్లు దయామణి, మరియా, లయన్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, ప్రతినిధులు దామెర్ల శ్రీనివాస్, గుండ్ల రామ్మూర్తి ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను సంఘం అధ్యక్షుడు వల్లపు సైదులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంఘ సీఈఓ నర్సింహా, రైతులు యాస మాధవి,మర్రిపెల్లి యాదయ్య,మర్రిపెల్లి గోవిందు,అంతటి బక్కయ్య, ముక్కంల మత్స్యగిరి,దడిపెల్లి ప్రభాకర్,పిట్టల ముత్తయ్య,అంతటి పరమేష్, కె.మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఆదేశానుసారం రాష్ట్రంలో రైతులు పత్తి కొనుగోలు విషయంలో దళారులను నమ్మి మోసపోకుండా పత్తి రైతుకు గిట్టుబాటు ధర ఏర్పాటు చేయమని, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల. నాగేశ్వరరావు రాష్ట్రంలోని పత్తి రైతుకు న్యాయం జరిగే విధంగా పత్తి కొనుగోలు చేయాలని. పత్తి మిల్లులలో సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల అనుసారం మాల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్నటువంటి పత్తి మిల్లులను చింతపల్లి మండలంలో పద్మావతి కాటన్ ఇండస్ట్రీస్ నర్సర్లపల్లి, విష్ణు సాయి కాటన్ ఇండస్ట్రీస్ చింతపల్లి, శివ సాయి కాటన్ ఇండస్ట్రీస్, చింతపల్లి ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ నక్క శ్రీను, వారితోపాటు డైరెక్టర్లు, మార్కెట్ కార్యదర్శి వేణు కుమార్, కాటన్ మిల్లుల యాజమాన్యాలు పాల్గొని ప్రతి కొనుగోలు కేంద్రాలు సీసీఐని ప్రారంభించడం జరిగింది.

***మర్రిగూడ :*** మండలంలో ఎట్టకేలకు ప్రతి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమ



య్యాయి. కొన్ని నెలలుగా ఎదురుచూస్తున్న రైతన్నలకు ప్రభుత్వం ఊరట కల్పించి మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో ఉన్న లక్ష్మీ అగ్రో కాటన్ మిల్, సరం పేటలో ఉన్న హరిహర కాటన్ మిల్ ప్రతి కొనుగోలు ప్రారంభించాయి. ఈ మేరకు మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం సంజీవరెడ్డి యరగండ్లపల్లిలో ఉన్న లక్ష్మీ అగ్రో కాటన్ మిల్ కేంద్రాల్లో వాహనంలో ఉన్న పత్తి తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలును కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు గ్రామాల్లో కనిపించే దళారులకు పత్తిని విక్రయించకుండా పూర్తిగా ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వం కల్పించే కనీసం మద్దతు ధరను పొందాలని ఈ సందర్భంగా వారు సూచించారు. సెక్రటరీ వేణు మాట్లాడుతూ పత్తిని ఆరబెట్టుకుంటే తేమశాతం 8 నుంచి 12 వరకు పొందడానికి అవకాశం ఎక్కువ ఉంటుందని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా తేమశాతం ఉంటే ప్రభుత్వం కల్పించే కనీసం మద్దతు ధర 7521 రూపాయలు పొందవచ్చునని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. కొనుగోలు ప్రారంభమవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాటన్ పర్చేజ్ ఆఫీసర్ కోటేశ్వరరావు, శేఖర్ రెడ్డి, అధికారులు రైతులు పాల్గొన్నారు.

# మండల పశువైద్యాధికారిగా నరేష్



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మండల పశువైద్యాధి కారిగా జంపాల నరేష్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి రవి నాయక్ బదిలీ పై వెళ్లగా ఆయన స్థానంలో పశువైద్య శాఖలో ప్రభుత్వని యామకాల్లో నూతనంగా ఉద్యోగం సాధించిన నరేష్ నేరేడుచర్ల మండల పశువైద్యాధికారిగా నియమితులైనారు.

# ఏబివిపి యాదగిరిగుట్ట నూతన నగర కార్యవర్గం ఎన్నిక



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యాదగిరిగుట్ట నగర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఏబివిపి నల్గొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద విద్యార్థి సంస్థ ఏబివిపి అని అన్నారు. విద్యార్థులందరిని జాతీయత బావం దేశభక్తి వెట్కపు నడిపిస్తూ విద్య రంగ, దేశంలోనీ సమస్యల పట్ల అను నిత్యం ఉద్యమాలు నిర్వహిస్తూ గత 76 సంవత్సరాలుగా ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థ ఏబివిపి అని కొనియాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. నగర కార్యదర్శి గా ఆర్వీందనీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చినందకు ఏబివిపి యాదాద్రి జిల్లా శాఖకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనతో పాటు నూతనంగా ఎన్నికైన నగర కార్యవర్గానికి వారికి శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరిగుట్టలోనీ విద్యారంగ సమస్యల పట్ల ఉద్యమాలు నిర్వహిస్తూ విద్యార్థులందరీని దేశభక్తీ వైపు నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమల దీపక్, కార్తీక్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరొసారి అవకాశం ఇవ్వండి

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్లుగబెల్లి నర్సిరెడ్డిని మరొకసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రచారంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మెతుకు సైదులు ఉపాధ్యాయులను కోరారు. అదే విధంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, బకాయి ఉన్నటువంటి డిఏలను విడుదల చేయాలని, పిఆర్‌సి రిపోర్ట్‌ని తెప్పించుకుని అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐలి హరిశంకర్, కంచుగట్ల వెంకన్న, సీనియర్ నాయకులు నారాయణ కృష్ణారెడ్డి, బొమ్మగంటి బాలరాజులు పాల్గొన్నారు.

***శాలిగౌరారం :*** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా నని, మరోసారి




అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. వరంగల్-ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్‌లో ఆయన ప్రచారం నిర్వహించి, ఉపాధ్యాయులతో మాట్లా డారు. అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకోవాలన్నారు. శాసనమండలి సభ్యుడుగా గత ఐదున్నరఏండ్లుగా ప్రభుత్వ పాఠశాలలతోపాటు కస్తూర్బా పాఠశాలలను (కెజిబివి), వివిధ యాజమాన్యాలు నిర్వహిస్తున్న పాఠశాలల సమస్యల పరిష్కారం కొరకు ఎన్నో పోరాటాలు నిర్వహించానని అన్నారు. మోడల్ స్కూల్‌లో మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకి కారుణ్య నియామకాలు చేపట్టాలని, మరోసారి అవకాశం ఇస్తే పెండింగ్లో ఉన్న ఉపా ధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, నాకు కేటాయించిన నిధులను మొత్తం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే కేటాయించానని, ఎమ్మెల్సీగా పని చేసిన గత సంవత్సరాల కాలంలో ఎలాంటి వ్యక్తి గత ప్రయోజనాలు ఆశించకుండా పని చేసాన్నారు. నాకు ఓటువేసి గెలిపిస్తే మీవాడిగా పనిచేస్తానని, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం టీఎస్ యూటీఎఫ్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, శాలిగౌరారం అధ్యక్షులు రాగి రాకేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడేరు రవికుమార్, ఆడిట్ కమిటీ సభ్యులు టి.నర్సింహ్మామూర్తి, కేతేపల్లి ప్రధాన కార్యదర్శి జయసాగర్, నకిరేకల్ ప్రధాన కార్యదర్శి శ్రీను, చక్రపాణి, చినేని కిషోర్, రామకృష్ణా రెడ్డి, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే

## మున్సిపల్ కమిషనర్ రామ్‌దుర్గారెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కోసం మంగళవారం మన మున్సిపాలిటీ కార్యాలయం నుండి ఎన్యుమరేటర్స్ వచ్చి ముందుగా ఒక ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి అని గుర్తించి డోర్ టు డోర్ స్టిక్కర్ అతికించి వెళ్తారు. అనంతరం 09.11.2024 నుండి మీ ఇంటికి సమగ్ర కుటుంబ సర్వే కోసం వచ్చినప్పుడు మీరు అందుబాటులో ఉంచుకోవలసినవి ఏమిటి అనగా మీ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్స్, రేషన్ కార్డ్ భూమి ధరణి పాసుబుక్ ఇవన్నీ అందుబాటులో ఉంచుకొని మా యొక్క ఎన్యుమరేటర్స్‌కు సహకరించవలసిందిగా కోరుతున్నారు.

# పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల దుపహాడ్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖల సహకారంతో పశు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం, కుత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన మరియు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పశు గణభివృద్ధి సంస్థ - నల్గొండ సహాయ సంచాలకులు డా బి వెంకన్న, డా. రాజశేఖర్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ శిభిరంలో 45 ఎదకు రాని, 26 ఎదకు వచ్చి గర్భం దాల్చని పశువులని నిపుణులు అయినా పశు వైద్యులచే పరీక్షించి చికిత్స నిర్వహించారు. అలాగే 185 పశువులన్నిటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న, అనంతారం పశువైద్యాదికారి యర్రంశెట్టి కిరణ్, పొనుగోడు పశువైద్యాధికారి శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్వైజర్ లింగయ్య , గోపాలమిత్రలు మాతంగి సైదులు, మహబూబ్ అలీ, నగేష్, వెంకన్న, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి





మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మంగళవారం నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నాగులమ్మ దేవాలయానికి భక్తులు ఎకువ జామునే స్థానాలు ఆచరించి దేవాలయానికి చేరుకొని పాలు, పెరుగు నెయ్యి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఎంతో పవిత్రమైన కార్తీక మాసంలో వచ్చే ఈ నాగుల చవితి వేడుకలకు ఒక ప్రత్యేకత నెలకొంది కోరిన కోరికలు నెరవేరతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం అనంతరం దేవాలయ అధ్యక్షురాలు దేవినేని శ్రీలత ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవినేని త్రిలోక్ చౌదరి, రమేష్, సీతారాం, శంకర్, యాదగిరి, అంజి బాబు, జానీ ,నాగులు, అజయ్ రెడ్డి సత్యం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**త్రిపురారం :** మండలంలోని నాగుల చవితి పర్వదినాన్ని బాసాపేట వద్ద స్వయంభు



రేణుక ఎల్లమ్మ త్రిపురారం బ్రిడ్జికల్ రోడ్‌లో గల ఉప్పల మైసమ్మ పుట్ట వద్ద మహిళలు తెల్లవారుజామున పుట్టకు పాలు పోసి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు దేవాలయ ప్రాంగణంలో నాగేంద్రుని విగ్రహం వద్ద అభిషేకాలు పూజ నిర్వహించారు. దేవాలయంలో భక్తులు కిటకిటలాడారు.

**పెన్‌పహాడ్ :** మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలోని మెహబూబా సుభాని దర్గా



వద్ద వెలిసిన పుట్ట వద్ద మంగళవారం గ్రామంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు గోపగాని సందీప్ గౌడ్ మాట్లాడు తూ కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత నాలుగవ రోజు అంటే చతుర్థినాడు నాగుల చవితిని జరుపుకుంటారని దర్గా వద్ద భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు ఏర్పా టు చేసినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా మహిళలు ఉపవాసం ఉండి నాగపూజను చేసి పుట్ట వద్దకు పాలు పోసి, నైవేద్యం సమర్పించడంతో పాటు, తమ సంతానాన్ని క్షేమంగా చూడాలని పాలు, కుంకుడు, పసుపు, విభూతి, బెల్లం, నల్ల నువ్వుల మిశ్రమంతో చేసిన తీపి పదార్థాలతో పాలు బెల్లం, తెల్ల నువ్వులు, ఉడకబెట్టని మిశ్రమంతో తయారు చేసిన పదార్థాలు పుట్టల వద్ద నైవేద్యంగా ఉంచారు. నాగదేవత పుట్టపై పసుపు, కుంకుమ్మ వేసి పూలు వేశారు. ఈ కార్యక్రమంలో జడ భవాని, జడ సరిత, బిట్టు జ్యోతి, తురక శిరీష, అమ్మనబోయిన కుమారి, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో

# వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

### ధనుంజయ నాయుడు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన పెన్ పహాడ్ తహసిల్దారుకు వినతి పత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కేవలం వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించడానికి ఎలాంటి ఆధారాలు లేక కేవలం రెక్కలను మాత్రమే నమ్ముకుని దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు ఇండ్లు లేక అనేక అవస్థలు పడుతున్నారని వారందరినీ గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, అలాగే కుటుంబ సభ్యులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు అందించాలని 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పొట్టకూటి కోసం గ్రామీణ ప్రాంతాలను వదిలి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లిన వ్యవసాయ కార్మికులను గుర్తించి వారందరి కూడా ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 60 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్స్ అందరికీ కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి పెరుగుతున్న నిత్య జీవితావసర వస్తువుల ధరలుగమనంలో ఉంచుకొని రోజుకు 700 రూపాయల కూలీ అందించాలని ఆయన కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నరసయ్య జయంత్ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఏడిఏ పద్మావతి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు పద్మావతి కోరారు. మంగళవారం మోత్కూర్ సహకార సంఘం ఆధ్వర్యంలోని వరి ధాన్యపు(సన్న రకం)కొనుగోలు కేంద్రాన్ని ఏడిఏ పద్మావతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర తోపాటు, బోనస్‌ను పొందవలసిందిగా కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన కొనుగోళ్ళు ప్రారంభించాలని కొనుగోలు కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారి గోపీనాథ్, సంఘం సిఈఓ వరలక్ష్మి, కొనుగోలు కేంద్ర సిబ్బంది కిషన్, సురేష్, సందీప్, మార్కెట్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.



# డివైఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా

### ద్యానబోయిన యాదగిరి, కవిడే సురేష్





వలిగొండ, మేజర్‌న్యూస్ : భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య డివైఎఫ్ఐ మండల మహాసభ మండలకేంద్రంలోని సంఘం కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ మహాసభలో మండల అధ్యక్షులుగా ద్యానబోయిన యాదగిరి, కార్యదర్శిగా కవిడే సురేష్ లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు యూత్ డిక్లరేషన్ పేరుమీద అనేక హామీలను ఇచ్చిందని రాష్ట్రంలో యూత్ కమిషన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమంకోసం కృషి చేయాలని, ఉద్యోగాల కోసం రాష్ట్రంలో వేలాది మంది లక్షల రూపాయలతో కోచింగ్ తీసుకొని ఉద్యోగాలకోసమని ఎదురు చూస్తున్నారని కాని రాష్ట్ర ప్రభుత్వం వారి పట్ల చిత్తశిద్ధితో ఆలోచించకుండా జాబ్ క్యాలెండర్ యొక్క విధి విధానాలను ప్రకటించడం లేదనివెంటనే ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక మంది ఉన్నత విద్యను అభ్యసించిన ఉద్యోగాలు లేకపోవడంతో నిరుద్యోగులాగా మారుతున్నారని వారికి ప్రభుత్వం రాయితీతో కూడిన రుణాలు ఇవ్వాలి,వలిగొండ మండల కేంద్రంలో క్రీడాలపైనా ఆసక్తి ఉన్న వారి కోసం మినీ స్టేడియంని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. 15 మందితో నూతన మండల కమిటిని ఎన్నుకోగా ఇందులో ఉపాధ్యక్షులుగా వడ్డెమాన్ మధు, దేశపాక బాబు,సహాయ కార్యదర్శులుగా ఆకుల రాజు, పెద్దబోయిన బీమరాజు, కోశాధికారిగా జరుగుమళ్ల శ్రీకాంత్,మండల కమిటి సభ్యులుగా అనగంటి గణేష్, పాలోజు శంకరాచారి, మారబోయిన ప్రశాంత్, పల్సం శ్రీకాంత్, వరికుప్పల సతీష్, పల్సం మహేష్, రొండి మల్లేష్‌లు ఎన్నుకోవడం జరిగింది.

# విద్యార్థిని విద్యార్థులకు షూస్, సాక్స్ అందజేత

### అందజేసిన హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యా యులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులందరికీ బ్లాక్ షూస్ సాక్స్ హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అందజేసి అనంతరం గౌరవ సలహాదారులు ఐటి పాముల రవీంద్ర మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని గతంలో కూడా కొన్ని కార్యక్రమాలకు ఆర్థిక సాయం చేశానని రాబోయే రోజుల్లో కూడా పాఠశాల అభివృద్ధి కోసం సహకరిస్తానని ఆయన తెలిపారు. అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. సామాజిక సేవలో హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎప్పుడు ముందుంటారని గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయులు అలకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అడగగానే వెంటనే స్పందించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహకారం అందించినందుకు హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నాగేల్లి వలి, పోలేపాక బిక్షపతి, వంగరి రమేష్, పబ్బు స్వామి, ఉపాధ్యక్షులు మైసొల్ల శ్రీకాంత్, అసోసియేషన్ సభ్యులు దయ్యాల వెంకటేశం, మహేష్, అనిల్, జగన్, అమరేందర్, విగ్నేష్, వెంకటేశం, మధు, జ్ఞానేశ్వర్ పోలేపాక నరేష్ మల్లం వెంకటేష్ సాయి ఉపాధ్యాయురాలు మునగపాటి వరమ్మ మామిడి కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్ కాలనీ హనుమాన్ ఆలయ నవగ్రహ విగ్రహాల ధ్వంసం

**-హిందూ దేవాలయాలపై ప్రత్యేక్ష దాడులను తీవ్రంగా ఖండించిన హిందూ సంఘాలు -ప్రభుత్వ వైఫల్యం వల్లే ఇలాంటి దాడులు పునరావృతం అవుతున్నాయి**



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 05) : హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటన శంషాబాద్ మున్సిపల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న హనుమాన్ దేవాలయం ముందున్న నవగ్రహ విగ్రహాలున్నాయి. అయ్యప్ప భక్తులు సోమవారం రాత్రి పూజలు నిర్వహించి వెళ్లారు. తిరిగి మంగళవారం తెల్లవారుజామున పూజలు చేయడానికి వచ్చి చూడగా నవగ్రహ విగ్రహాలు ధ్వంసం అయ్యి ఉండడంతో చూసి ఆందోళనతో స్థానికులకు సమాచారం తెలియజేశారు. స్థానికులు అక్కడకి వచ్చి పరిశీలించి ఎయిర్పోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ తో ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న నవగ్రహ విగ్రహాలను ఎంతోమంది భక్తులు నిత్యం పూజిస్తుంటారని అలాంటి దేవత విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో హిందూ దేవాలయాల పై దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో ఇలాంటి వారిని శిక్షించకపోవడం వల్లే దుండగులు రెచ్చిపోయి హిందూ దేవాలయాలపై ప్రత్యేక్ష దాడులకు ఎగబడుతున్నారన్నారు. ఇకనైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు. హిందూ దేవాలయాలపై ప్రత్యేక్ష దాడులకు దిగుతున్నారు సందర్భంగా నేడు శంషాబాద్ వ్యాప్తంగా అందరు





స్వచ్ఛందంగా బందు నిర్వహించాలని హిందూ సంఘాలు పిలుపునిచ్చారు. నవగ్రహ విగ్రహాలను పునహా ప్రతిష్టించే వరకూ పోరాటం తప్పదని హిందూ సంఘాలు హెచ్చరించాయి.

## ఆలయాలపై దాడికి నిరసనగా తెలంగాణ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం






శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 05) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద నవగ్రహాల విగ్రహాలను ధ్వంసం చేసిన నేపథ్యంలో దుండగులను కఠినంగా శిక్షించాలని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ మాట్లాడుతూ... కేవలం హిందూ దేవాలయాలను టార్గెట్ గానీ కొందరు శిక్షణ పొందిన ముస్లిం మూకలు వరుస దాడులకు దిగుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రభుత్వం వైఫల్యం వల్లనే ఇలాంటి వాళ్ళు తెలంగాణ రాష్ట్రంలో రెచ్చిపోతున్నారని మహేందర్ అన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరియంతో తెలుపాలని డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించి హిందూ దేవాలయాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వీల ప్రభుత్వానికి చేతకాకపోతే మేమే ప్రత్యక్షంగా చర్యలకు దిగుతామని తెలంగాణ ప్రభుత్వానికి హెచ్చరించారు. తక్షణమే శంషాబాద్ లో జరిగిన ఘటనకు కారకులైన వారిని శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## రంగారెడ్డి జిల్లా బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షుడుగా కేతరాజు నర్సింహ ఎన్నిక



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (నవంబర్-05) : బిసి హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం మంగళవారం రాజేంద్రనగర్ లోని సీపీఐ పార్టీ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ లో జరిగింది. రంగారెడ్డి జిల్లా %దీ జ% హక్కుల సాధనసమితి అధ్యక్షుడుగా కేతరాజు నర్సింహా, ప్రధాన కార్యదర్శిగా పల్నాటి యాదయ్య, కోశాధికారిగా పొన్నం శ్రీను, 11 మంది కార్యవర్గ సభ్యులుగా 16 మంది కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేతరాజు నర్సింహా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో బీసీల హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు. బీసీ సామాజిక వర్గాన్ని ఒక్క తాటిపైకి తీసుకువచ్చి ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుడుతానన్నారు. బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం అన్నారు. బీసీ సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. బీసీ సామాజిక వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తానన్నారు. తన పై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అందోజ్ రవీంద్ర చారికి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగన్ కు, సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డికి, బీసీ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ్ నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు,స్వాగత సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 05): మండలంలోని పులిమామిడి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘనంగా ఆత్మీయ స్వాగత, వీడ్కోలు సన్మానం నిర్వహించారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో పులిమామిడి పాఠశాలలో 12 సంవత్సరాలు విద్యార్థులకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయురాలు శైలజ మహేశ్వరం మండలం మోహబత్‌నగర్ పాఠశాలకు బదిలీపై వెళ్ళారు. ఆమె సేవలను గుర్తించి 2018లో మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా బాలబాలికలకు బహుమతులు అందజేశారు. నూతన ఉపాధ్యాయులకు స్వాగత సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనేగౌని సంధ్యాదామోదర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజుగౌడ్, ఏఏపీసీ చైర్మన్ పుష్పలత, అంబేద్కదర్ సంఘం అధ్యక్షుడు మహేష్, అంగన్వాడీ టీచర్ సౌభాగ్య,నాయకులు మల్లయ్య, తల్లిదండ్రులు భాస్కర్, శ్రీశైలం, మహేష్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రామంజపూర్‌లో ప్రపంచ మధుమేహ వ్యాధి వారం




శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 05) : ముచ్చింతల్ జిమ్స్ హెూమియోపతి మెడికల్ కాలేజీ %�డ% ఆసుపత్రి- ఎన్ ఎస్ ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీం)విభాగం వారి ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం రామానుజాపూర్ గ్రామ పంచాయతీ సహకారంతో ప్రపంచ మధు మేహం వ్యాధి వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిడిగా విచ్చేసిన జిమ్స్ డాక్టర్ ఝాన్సీ మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో ప్రీ-డయాబెటిక్ మరియు డయాబెటిక్ వ్యక్తులకు ఉచితంగా డయాబెటిస్ స్క్రీనింగ్ మరియు మందులు అందించారు. స్టాండర్డ్ స్కోర్లు మరియు గ్లూకోజ్ పరీక్షలు ప్రమాదంలో ఉన్నవారిని గుర్తించడానికి ఉపయోగించబడ్డాయి మరియు రోగి ప్రీడయాబెటిక్ దశలో ఉంటే, దానిని ఎలా నివారించాలో, డైట్ చార్ట్ ప్రకారం మరియు ఇప్పటికే మధుమేహం ఉన్నవారిని గుర్తించడం జరిగింది, అలాగే డైట్ చార్ట్ కూడా ఇవ్వబడింది. ఈ సందర్బంగా జిమ్స్ డాక్టర్స్ బృందం మధుమేహం పట్ల అవగాహనా కల్పిస్తూ..సుమారు 80 మందికి పైగా షుగర్ పరీక్షలు నిర్వహించి ఫ్రీ గా మందులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఫనీష్ , డాక్టర్ ఆకాశం డీప్. దాస్ డాక్టర్ హరిష్మా, జిమ్స్ పి జి డాక్టర్లు, ఇంటర్న్లు, వైద్య బృందం మరియు గ్రామ ఆశవర్కర్లు జిల్లా పరిషత్ పాఠశాల పిల్లలు %�డ% టీచర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విగ్రహాల విధ్వంసానికి పాల్పడడం పిరికిపంద చర్య

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొక్క వేణుగోపాల్**



శంషాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 05) : తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల దాడులకు, విధ్వంసానికి దిగుతున్న వైఖరికి నిరసనగా నేడు హిందూ సంఘాల ఆధ్వ ర్యంలో స్వచ్ఛం దంగా శంషాబాద్ వ్యాప్తంగా బంద్ నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ పిలుపునిచ్చారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలో నవగ్రహాల విగ్రహాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్యని దీనిని ఖండిస్తున్నామని బొక్క వేణుగోపాల్ అన్నారు. దేశంలో ఎక్కడ చూసినా నేడు హిందూ ఆలయాల పైన ని ఒక వర్గం వారు ప్రత్యక్షంగా దాడులకు దిగుతున్నారు దీని వెనకాల ఉన్న శక్తులను ప్రభుత్వం కనిపెట్టి తగిన శిక్షలు వేసి దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఒక వర్గాన్ని టార్గెట్ చేసి దాడులు నిర్వహిస్తుండగా ప్రభుత్వం కదలికలు శూన్యమని ఆయన అన్నారు. వెంటనే ఈ దాడులు నిర్వహించిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతల విషయంలో విఫలమయిందని ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో దేవాలయాలపై జరుగుతున్న చర్యలు తన దృష్టికి రావడం లేదా అని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరా పెన్షన్లు వెంటనే పెంచాలి : విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య



యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 5): కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఆసరా పింఛన్లు పెంచాలని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని మాల్ లో ఆసరా పింఛన్ దారుల ఆవేదన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాళ్ల జంగయ్య మాట్లాడుతూ... పింఛన్లు పెంచకపోతే నవంబర్ 26న చలో హైదరాబాద్ నిర్వహించి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడముందుకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మాట తప్పుతుందని, భర్త చనిపోయిన వారికి కొత్త పింఛన్లు సాంక్షన్లు చేయలేకపోతుందని, వికలాంగులకు సైతం మాయమాటలు చెప్పిన ప్రభుత్వం ఇకనైనా వైఖరి మార్చుకొని, వెంటనే పింఛన్లు పెంచి, కొత్త పింఛన్లను సాంక్షన్ చేయాలన్నారు. లేకుంటే నవంబర్ 26న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పెన్షన్ దారులందరూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పి ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీరామదాసు వెంకటాచారి, గుద్దేటి సైదులు, జిల్లా అధ్యక్షులు కరెంటు శ్రీనివాస్, మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యాచారం జంగయ్య, గువ్వల యాదయ్య, మద్దెల బాలరాజు, ఉపాధ్యక్షులు మొహమ్మద్ సలీం, కొమ్ము రాములు, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల సంజీవ, మాల్ మాజీ సర్పంచు లు సుభాని, బెల్లీ జంగయ్య, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బోడ ముత్యాలు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మంద లింగం, వీహెచ్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోచయ్య కళాకారులు కుమార్, ఝాన్సీ పాల్గొన్నారు.

సూర్య



### దామరచర్ల నర్సాపురం ఎక్స్ రోడ్‌లో గల

# అండర్ గ్రౌండ్ పాసింగ్ నిర్మించాలి



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి నరసాపురం ఎక్స్ రోడ్‌లో గల రైల్వే గేట్ ను మూసి వేయడంతో అండర్ గ్రౌండ్ పాసింగ్ నిర్మించాలని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎంపీకి దామరచర్ల రాజకట్టు నర్సాపురం శాంతినగర్ కపూర్ తండా ఈ గ్రామాల రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించగా ఎంపీ, ఎమ్మెల్యే తక్షణమే అండర్ గ్రౌండ్ పాసింగ్ నిర్మించే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ మాజీ సర్పంచులు బంటు కిరణ్, బైరం నరసయ్య, నాయకులు కందుల శ్యాంసుందర్ రెడ్డి, గాలం వెంకన్న యాదవ్, కందుల నరసింహారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధి లో మంగవారం క్షేత్రపాల కుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసా గాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచార్యులు, అర్చకులు మురళి కృష్ణమాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండ పంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

# సిఎంను కలసిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌లోని జూబ్లిహి ల్స్‌లో గల ముఖ్యమంత్రి స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 8వతేదీన యాదగిరి గుట్ట పర్యటన నేపథ్యంలో పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజక వర్గనికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ఉన్నారు.

# పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్






భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దేశంలో కొనసాగుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరే కంగా ప్రజలందరూ ఐక్యంగా ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి దోపిడీ రైత సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. మంగళవారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ధోతిగూడెం గ్రామంలో సిపిఎం మండల 8వ మహాసభ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి అధ్యక్షతన జరుగగా మహాస భకు ముఖ్యఅతిథిగా జహంగీర్ హాజరై మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ గ్రామాన సిపిఎం నాయకత్వంలో ప్రజలను సమీకరించి పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించాలని దేశంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదాన్ని మతతత్వాన్ని ప్రజలలో పెంచి పోషిస్తూ దేశ సమాఖ్యత సమగ్రతను దెబ్బతీస్తున్నారని ఆవేదనను వెలిబుచ్చారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసి ప్రజల యొక్క హక్కులను కాలరాయాలని చూస్తున్నారని ప్రజలందరినీ అశాస్త్రీయమైన సనాతన పద్ధతుల వైపు నడిపిస్తున్నారని ఈవిదానాలకు వ్యతిరేకంగా ప్రజలలో శాస్త్రీయ మైన ఆలోచనలు పెంచాలని తెలియజేశారు. జెమినా ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కు లను కాల రాయాలని చూస్తున్నదని ఈ విధానాన్ని సిపిఎం పూర్తిగా వ్యతిరేకి స్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం వైపు బిజెపి అడుగులు వేస్తుందని మోడీ పాలనలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని మహిళలకు భద్రత కరువైందన్నారు కొన్ని రాష్ట్రాలలో స్త్రీలపై హత్యలు అత్యా చారాలు దాడులు విపరీతంగా జరుగుతున్నాయన్నాయని ఆవేదన వెలిబుచ్చారు, మరోవైపు నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రజలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని 10 సంవత్సరాల బిజెపి పాలల్లో నిరుద్యోగం పెరిగిందని, డీజిల్ పెట్రోలు, నిత్యవసర వస్తువులు ధరలు పెరిగియాని ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళల రక్షణ కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, పెరిగిన ధరలను అరికట్టాలని ప్రజలందరూ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటాలలో పాల్గొ నాలని జహంగీర్ పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేసినారు. రైతు రుణమాఫీ అందరికీ చేయాలని, రైతు భరోసా వెంటనే రెండు పంటలకు సంబంధించినది అందించాలని, లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరినారు. మండ లంలో పరిశ్రమల కాలుష్యం, క్రషర్ మిల్లుల కాలుష్యం, మూసీ కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో ఈ కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాల కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ జిల్లా మూడో మహాసభల సన్నాక సమావేశం ఈనెల తొమ్మిదవ తేదీన చౌటుప్పల పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలియజేసినారు. మహిళలు నేటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో మహిళా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఇంకా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి పాల్గొని మాట్లాడగా మహాసభల ప్రారంభానికి ముందు సిపిఎం జెండాను సిపిఎం సీనియర్ నాయకులు గుర్రం రామచంద్రారెడ్డి ఎగరవేయగా, ఈ మధ్యకాలంలో అమరులైన సీతారాం ఏచూరితో పాటు మిగతా అమర వీరులకు మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా, మండల అభివృద్ధిపై వివిధ సమస్యలపై మండల కార్యదర్శి వరద సభ్యులు కోట రామచంద్రారెడ్డి తీర్మానాలు ప్రవేశపెట్టినారు. ఈ మహాసభలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యా లు, మండల నాయకులు ముద్దం సత్తయ్య, నెలికంటి జంగయ్య, పత్తి బిక్షపతి, సిలువేరు లాలయ్య,కోట రమేష్, కలుకూరి బిక్షపతి, బొడ్డు కిషన్, గంగాదేవి సాయినాథ్, నోముల కృష్ణారెడ్డి, పగిళ్ల రేణుక, ప్రసాదం రామేశ్వరి, గుర్రం కలమ్మ, అమృత, పుష్పలత, వారాల మల్లారెడ్డి, వాకిటి పద్మా రెడ్డి పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన అమనగంటి శేఖర్ కుటుంబ సభ్యులకు మంగళవారము పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారిని పరామర్శించారు. మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో తక్షణ సాయం కింద పదివేలు , రూ.40000 ఇద్దరు పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు మక్తాల రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి నరసింహ, జూలూరు గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు వెంకటేశం మరియు ధర్మారెడ్డి పల్లి గ్రామ శాఖ కొమిరే విజయ్, సుర్వి వెంకటేశం గౌడ్,బి ఎల్ ఏ కనక బోయిన మీన్ రాజ్, గంగాపురం జంగయ్య, కొమురె యాదయ్య, ఆమనగంటి శంకర్, చిన్న అమనగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకోం

### - యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాకాల సతీష్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పై ఇష్టానుసారం మాట్లాడితే చూ స్తూ ఊరుకోమని యూత్ కాం గ్రెస్ మండల అధ్యక్షుడు పాకాల సతీష్ ఉన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నిక ల్లో చిరుమర్తి లింగయ్యను నకిరే కల్ ప్రజలు చిత్తుగా ఓడించి ఇంటికి పంపించిన బుద్ధిరా లేదని అన్నారు. నకిరేకల్ నియో జకవర్గంలో రెండుసార్లు గెలి పిస్తే ఏమాత్రం అభివృద్ధి చేయ కుండా, బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి సొమ్ము చేసుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి ప్రథంలో నడుస్తుందని ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తన నోరు అదుపులో పెట్టుకోకపోతే నకిరేకల్ నియోజకవర్గం తోపాటు భువనగిరి పార్లమెంట్ పరిధిలోనే కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం.